చేపల వేటకు వెళ్లి చెరువులో పడి యువకుడి మృతి

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణం నాయక్ వీధికి చెందిన యువకుడు గురువారం కంభం చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు జారీ నీటిలో పడి షేక్. ఇర్ఫాన్ 29 (సం) అనే యువకుడు మృతి చెందాడు. మృతి చెందిన షేక్ ఇర్ఫాన్ అందరికీ సుపరిచితుడు. ఎలక్ట్రిషన్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కాలంలోనే మృతుని తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ ఘటన మరువక ముందే మళ్లీ దుర్ఘటన జరగడంతో కుటుంబ సభ్యులు మరియు వీదిలోని ప్రజలు కన్నీటి పర్యంత మయ్యారు. ఇంటికి ఒక్కడే పెద్ద దిక్కు కావడంతో తల్లి శోకసముద్రంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

విద్యార్థి సంఘ నాయకులను అభినందించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రజాస్వామ్యంయుతంగా ఎన్నికలు జరిగే విధానంలోనే పాఠశాల విద్యార్థి నాయకుడిని విద్యార్థి ఎన్నికలు జరిగాయి. పాఠశాల విద్యార్థి సంఘ నాయకులుగా పి.జగన్, ఈర్ల స్రవంతి పోటీ చేశారు. ఎన్నికల్లో ఒక్క ఓటుతో గెలిచిన జగన్, ఓడిపోయిన స్రవంతిని ఏఐఎస్ఎఫ్ నాయకులు అభినందించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి విద్యార్థి ఎన్నికలు అన్ని పాఠశాలలో, కళాశాలలో జరగాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్రాజ్, కనిగిరి పట్టణ కన్వీనర్ జి.సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు గురవయ్య, శంకర్ పాల్గొన్నారు.

గ్రాండ్ సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రంలోని జీసస్ హీలింగ్ టెంపుల్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సింగా ఏసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా దోర్నాల మండల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, యేసుక్రీస్తు యొక్క జననం అందరూ సంతోషించాల్సిన విషయం పాపులను రక్షించడానికి యేసు క్రీస్తు భూమ్మీదికి వచ్చాడు ఆమె తెలియజేసి ఇది ఒక నెల అంతా క్రైస్తవులు మాత్రమే కాక అందరూ జరుపుకునే పండుగని ఆమె తెలియజేశారు. విశిష్ట అతిధిగా ఆహ్వానించబడిన దైవజనులు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ గుర్రం శేఖర్ పాల్గొని ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు అలానే జీసస్ హీలింగ్ టెంపుల్ ట్రెజరర్ హెప్సిబారాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పుట్టిన రోజులు ఇంకా అనేకం జరుపుకోవాలని ఆయన ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సింగరాజేష్ పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు తర్లపాడు సంఘ పాస్టర్ విజయ కుమారు పాల్గొని దైవ వర్తమానం అందించారు. యేసయ్య నమ్ముకున్న వారికే పరలోక రాజ్యమని తెలియజేశారు. సింగా నాగరాజ్ సన్నిధి కరుణాకర్, దోర్నాల మండల పాస్టర్, అనేక క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొన్నారు.

క్రికెట్, వాలీబాల్ షటిల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు 25 వేల విలువగల డ్రస్ట్ బిన్లులు క్రికెట్ కిట్లు వాలీబాల్సు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బుడం గుంట విజయ వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి చేతుల మీదుగా పరిపాలన అధికారి డిఎస్‌వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి.విజయ మాట్లాడుతూ గ్రామీణ గృహినిలు పరిసరాలశుభ్రతలను పాటించి డస్ట్ బిన్లలను వినియోగించుకోవాలని అలాగే క్రీడాకారులు క్రికెట్ కిట్లు ద్వారా నైపుణ్యతను మెరుగుపరరుచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడురి ఎరిక్షన్ బాబు జన్మదిన సందర్భంగా దోర్నాల మండల మండల టిడిపి నాయకులు ఎరీక్షన్ బాబుకి శాలువా కప్పి గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన ఒంగోలు పార్లమెంటు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, ఒంగోలు పార్లమెంటు యస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పి చంటి, మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు దేసు నాగేంద్ర బాబు, దోర్నాల మండల టిడిపి నాయకులు షేక్ ఇస్మాయిల్, షేక్ బాషా, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, శేఖర్, మరియు టిడిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వసతి గృహం ప్రారంభం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల దివ్యాంగులకు ఈనెల 15వ తేదీన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కనిగిరిలో దివ్యాంగులకు వసతి గృహం ప్రారంభించడం జరుగుతుందని శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దోసపాటి నరసయ్య అన్నారు. గురువారం పట్టణంలోని గూగుల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆవరణలో శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ కార్యా లయంలో దివ్యాంగుల సమావేశం జరిగింది. 15వ తేదీ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ ఆటల పోటీల్లో విజేతలైన దివ్యాంగులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన దివ్యాం గులకు బహుమతులు అందజేస్తామన్నారు. అదే విధంగా కార్యాలయంలో జూటూరి స్వాతి జ్ఞాపకార్థం జూటూరి శ్రీను, హనుమంతరావు దివ్యాంగులందరికీ భోజనాలు అందజేసినందుకు దోసపాటి నరసయ్య వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీమంత్రి గాదె వెంకటరెడ్డి తనయుడు వైయస్సార్సీపీ బాపట్ల నియోజకవర్గం నాయకులు గాదె మధుసూదన రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తుఫాను ప్రభావం వలన రైతులకు అపారం నష్టం కలిగించిందన్నారు. ముఖ్యంగా బాపట్ల నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించేలా 'మహిళా శక్తి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్వయం సహాయక సంఘాలలోని మహిళలు మెరుగైన జీవనోపాధితో మరింత ఆర్థిక స్వావలంబన సాధించేలా 'మహిళా శక్తి ఆటో పథకం' ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. డి.ఆర్.డి.ఏ-వై.ఎస్.ఆర్.కె.పి. ఆధ్వర్యంలో జిల్లాలోని 12 మంది ఎస్.సి., ఎస్.టి. స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేకుండా ఈ పథకం క్రింద రూ.35,66,945 లు విలువైన ఆటోలను గురువారం కలెక్టరేట్లో ఆయన అందించారు. అనంతరం జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, మేయర్ శ్రీమతి గంగాడ సుజాతలతో కలిసి జెండా ఊపగా, లబ్ధిదారులు తమ ఆటోలను ర్యాలీగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం క్రింద లబ్ధిపొందడానికి మహిళలకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండడంతో పాటు 18-45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని చెప్పారు. లబ్ధిదారులు కోరుకున్న ఆటో మోడల్ ఖరీదులో 10 శాతం వాటాను ముందుగా ఎస్.హెచ్.జి. పొదుపు ఖాతాలో జమ చేయాల్సి ఉంటుందన్నారు. లబ్ధిదారుల పేరు మీదనే ఆటో రిజిస్ట్రేషన్, ఆటోకు మరియు లబ్ధిదారుకు తప్పని సరిగా ఇన్సూరెన్స్ చేయాలని చెప్పారు. ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ నిధుల నుండి వడ్డీ లేని రుణంగా ఈ అప్పు ఇస్తామని, దీనిని 48 నెలల పాటు వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుత లబ్ధిదారులలో 9 మంది ఎస్.సి.లు, ముగ్గురు ఎస్.టి.లు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరికి మంజూరు చేసిన ఒక్కో ఆటో ఖరీదు మోడల్ ను బట్టి కనిష్ఠంగా రూ.2,53,000 ల నుంచి గరిష్టంగా రూ.3.35,000 ల వరకు ఉన్నట్లు చెప్పారు. డ్రైవింగ్ వచ్చిన, లైసెన్స్ కలిగిన మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళలు ఏ రంగంలోనూ తీసిపోరని, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఆయన సూచించారు. జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్ని విధాల అండగా ఉంటున్నారని అన్నారు. ఈ దిశగా అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మేయర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వశక్తితో నిలబడేలా ఆటోలు నడపడానికి ముందుకు రావడం మహిళా శక్తికి నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు.

మహిళలు ఆర్థికంగా ముందడుగు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ఈ కార్య క్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. రవికుమార్, డి.టి.సి. ఆర్. సుశీల, డి.పి.ఎం.,లు, ఏ.పి.ఎం.లు, బ్యాంకు అధికారులు ఉన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుగుతున్న జగనన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని బొగ్గంపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలన్నీ పేద బడుగు బలహీన వర్గాలు అందరికీ అమలు జరగాలంటే 2024 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచి దేవుని బోయిన సుబ్బయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం - కాంగ్రెస్ సంబరాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మొదటి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం మహోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నియోజకవర్గ కేంద్రమైన దర్శినందు, మండల కేంద్రమైన తాళ్లూరు నందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవాల నిర్వహించారు. రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం, పూలాభిషేకం నిర్వహించి బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవాలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సారధ్యంలో టిపిసిసి అధ్యక్షునిగా బిఆర్ఎస్ దొరలను ఓడించి కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు నడిపించారని, అదే స్ఫూర్తితో ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా 2024వ సంవత్సర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కైవసం చేసుకుని ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం విల్సన్, జల్లి వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీరామ్‌రెడ్డి, అజయ్, ఎస్.కె రసూల్, జకరయ్య పాల్గొన్నారు.

ఎరిక్షన్ బాబును గెలిపించుకుందాం : దామచర్ల

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఎర్రన్నపాలెం నియోజకవర్గంలోని టిడిపి నాయకుల్లో ఏమైనా మనస్పర్ధలు ఉంటే అవన్నీ పక్కనపెట్టి జరగనున్న ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసే గూడూరు ఎరిక్షన్ బాబును గెలిపించుకుందామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. గురువారం యర్రగొండ పాలెంలో నూతనంగా నిర్మించిన తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు జనార్ధన మాట్లాడుతూ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా గూడూరు ఎరిక్షన్ బాబు వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజలతో మమేకమవుతున్నారన్నారు. ఇప్పటికే ఒక్కొక్క గ్రామానికి రెండు సార్లు తిరిగి ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. తుఫాన్ దెబ్బకు పంటలన్నీ నేత మునిగి రైతులు తీవ్ర నష్టాల పాలైతే పంటలను పరిశీలించాల్సిన ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తొందర్లోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజలందరికీ మంచి పరిపాలన అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఇంకా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తు మూల అశోక్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, టీడీపీ సీనియర్ నేత డాక్టర్ మన్నే రవీంద్ర, టీడీపీ మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు శనగ నారాయణరెడ్డి, పయ్యావుల ప్రసాదు, ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ డాక్ సేవక్ పొదిలి బ్రాంచ్ కార్యదర్శిగా ఫయాజ్

విశాలాంధ్ర-కనిగిరి : ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పొదిలి బ్రాంచ్ కార్యదర్శిగా షేక్ ఫయాజ్ ఇటీవల జరిగిన ప్రథమ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం శంఖవరం సబ్ పోస్ట్ ఆఫీస్ లో గ్రామీణ డాక్ సేవకు ఉద్యోగులు ఫయాజ్ ను ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కేబి మీరావలి,కోశాధికారి పెన్నా రమణయ్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

2000 హెక్టార్లలో పంట నష్టం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్లో 6 మండలాల్లో సుమారు 2000 హెక్టార్లలో వివిధ రకాల పంటలకు నష్టం జరిగినట్లు ఏడిఏ ఈవి రమణ ఉన్నత అధికారులకు ప్రాథమిక అంచనా నివేదించారు. వరి 300 హెక్టర్లు మిరప 190 హెక్టార్లు పొగాకు 140 హెక్టార్లు బొబ్బర్లు 220 హెక్టార్లు మినుము 785 హెక్టార్లు వేరుసెనగ 40 హెక్టార్లు మిగతా పంటలకు అరకొర నష్టం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రాథమిక అంచనాలో పేర్కొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాల రోడ్లు అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా మారాయి. చినుకు పడితే రోడ్లపై వెళ్లలేక వాహనదారులు, పాదా చారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలో గల బసవాపురం గ్రామంలోకి వెళ్లే రోడ్డు తుఫాను ప్రభావంతో రోడ్లపై నీళ్లు నిలిచి సాగర్ కాలువలా మారింది. ఈ గ్రామం నుండి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రెడ్డి నగర్ నుండి బసవాపురం వెళ్లే రోడ్డును అధికారులు పరిశీలించి స్పందించి ఈ రోడ్డు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పేదల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ఉందని, ఈ పథకాలతో ప్రజలందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని సర్పంచ్ కందిమల్ల గీతాంజలి అన్నారు. మండలంలోని సింగనపాలెం గ్రామంలో గురువారం ఎంపీడీవో ఎన్‌వీఎల్ హనుమంతరావు అధ్యక్షతన వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన హామీలన్నిటిని అవినీతికి తావు లేకుండా పథకాలను అమలు చేశారన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జె.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ముందుగా విద్యలో బాగా రానిస్తున్న 9 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అన్ని శాఖల అధికారులకు దుశ్యాలువాలతో సన్మానించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుత్తా నారాయణరావును ఘనంగా సన్మానించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నేటితో ముగిసాయి. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ జి ఆదిలక్ష్మి, వై కె పి ఏపిఎం యం హనుమంతరావు, హౌసింగ్ ఏఈ సిహెచ్ హను మంతరావు, వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్, వీఆర్వో నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వై అంజమ్మ పాల్గొన్నారు.

పాత తహసీల్దార్ కార్యాలయం పరిశీలన

విశాలాంధ్ర-కనిగిరి : తహసిల్దార్ ఆవరణలో ఉన్న శిధిలావస్థకు చేరిన పాత తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ గురువారం పరిశీలించారు. చిన్నపాటి మరమత్తులు చేస్తే తాసిల్దార్ కార్యాలయం వినియోగంలోకి వస్తుందని అభిప్రాయపడ్డారు. త్రిక ఎన్నికలకు ఉపయోగపడుతుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ ఆర్డీవో దృష్టికి తెచ్చారు. ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ నూతన పైకప్పు ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు పంపాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు.

దివ్యంగులకు వీల్ చైర్ పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : అంకాలమ్మ వీధిలోని అనూష (దివ్యాంగురాలు) కువీల్ చైర్ నుమానవతా సంస్థ కార్యదర్శి, మాజీ సర్పంచ్ దరిశి వెంకట మనోహర ప్రసాద్ కుమారుడు మహీధర్ కాంత్,శ్వేత వర్ధినిల వివాహకానుకగా అందించడం జరిగింది.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆపదలో ఉన్నవారిని దయగల హృదయంతో ఆదుకోవాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. గురువారం సూర్య దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా ఆధ్వర్యంలో కష్టాల్లో ఉన్న దివ్యాంగురాలుని ఆదుకున్నారు. వివరాల్లోకి వెళితే.. దొనకొండ మండలం సంగాపురం గ్రామంలో నివసిస్తున్న దివ్యాంగురాలు ఇప్పిలి కనక లక్ష్మిని ఆటో డ్రైవర్ యాక్సిడెంట్ చేయడం వలన కుడికాలు విరిగి నడవలేని పరిస్థితిలో ఉన్నది వైద్యులు కాలు ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. ట్రీట్మెంట్‌కి డబ్బులు లేక ఇబ్బంది పడుతుంది. ఈమె భర్త మున్నయ్య పుట్టిగుడ్డివాడు గతంలో సూర్య శ్రీ ట్రస్ట్‌లో నివసిస్తున్న వీరికి వివాహం కూడా జరిపించడం జరిగింది. ఈ దంపతులకు జీవనోపాధికి ట్రస్ట్ ద్వారా చిల్లర దుకాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు కనకమహాలక్ష్మికి కాలు ఆపరేషన్‌కు దాతల సహకారంతో సర్దార్ భాషా, మారెళ్ళ సుబ్బారావుల చేతుల మీదుగా 43 వేల రూపాయలు కనక లక్ష్మికి అందచేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దివ్యాంగురాలు కనకలక్ష్మి కాలు తీసేసి పరిస్థితిలో సర్దార్ సంప్రదించి తన బాధని వ్యక్తం చేశారని, వెంటనే స్పందించి మానవత్వంతో దాతలు మండవ గీత 22వేలు. బొబ్బూరి సురేష్ 12300. సుమంత్ బొద్దులూరి 10 వేల రూపాయల సహకారంతో కాలు ఆపరేషన్ చేయించారని తెలిపారు. సర్దార్ బాషా మాట్లాడుతూ దివ్యాంగుల మునయ్య కనక లక్ష్మి దంపతులకు ట్రస్ట్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

పిల్లలకు మోటివేషనల్ క్లాసులు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక వాసవీ విద్యానికేతన్ నందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ వికాసతరంగిణి మార్కాపురం శాఖ తరుపున పిల్లలకు మోటివేషనల్ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ మహిళా పోలీసు శిరీష మరియు వికాస తరంగిణి సమన్వయ కర్తలు కొల్లి విజయ, నారాయణం లావణ్య పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ రంగయ్య అధ్యక్షతన పిల్లలకు శిరీష వక్తగా వ్యవహరించారు. పిల్లలు తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలని, గురువుల పట్ల గౌరవం, భవిష్యత్తుకు ఒక లక్ష్యం, దాన్ని సాధించాలనే మొండి పట్టుదల కలిగి ఉండాలని ఉదాహరణలతో అద్భుతంగా ప్రసంగించారు. పాఠశాల ప్రిన్సిపల్ శిరీష వారి అద్భుత వాక్యాలను ప్రశంసించారు. శిరీష, విజయలను దుశ్శాలు వాలతో సత్కరిం చడం జరిగింది.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఘటనపై మంత్రి సురేష్ సీరియస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో యువకుడి ఆత్మహత్యాయత్నం సంఘటనపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులతో మాట్లాడారు. సంఘటనను సీరియస్‌గా తీసుకున్న మంత్రి సురేష్ పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఆయన కోరారు. మోజెష్‌కు మెరుగైన వైద్యం అందించాలన్నారు. బాధితకుటుంబాన్ని ముఖాముఖిగా తాను కలిసి మాట్లాడు తానని, ఇటువంటి సంఘటనలో ఎవరు దోషులుగా తేలినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. వైద్యశాలలో ఉన్న మోజెష్ తల్లిదండ్రులతో మంత్రి ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు.

మార్కాపురంలో..ఆఫ్రికా నత్తలు

పచ్చదనాన్ని హరించే జీవులా..?

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురంలోని పలు ప్రాంతాల్లో ఆఫ్రికా నత్తలు హల్చల్ చేస్తున్నాయి. పట్టణంలోని మాగుంట మునిసిపల్ పార్క్‌లో నత్తలు పెద్ద సంఖ్యలో కనిపించాయని పలువురు స్థానికులు తెలిపారు. ఈ నత్తలు మొక్కలను, చెట్లను ఆహారంగా తీసుకుని పర్యావరణాన్ని తీవ్రంగా నాశనం చేస్తాయని పలువురు పర్యావరణ పరిరక్షకులు చెపుతున్నారు. పురపాలక సంఘం అధికారులు, వెంటనే నత్తలను నివారించడానికి కృషి చేయాలని వారు కోరుతున్నారు. వాటిని అలాగే వదిలేస్తే మొక్కలు మొత్తం సర్వనాశనం అవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆఫ్రికా నత్తలను నివారించడానికి ప్రయత్నం చేయాలని వారు కోరుతున్నారు. ప్రజలు కూడా అలాంటి నత్తలు కనిపిస్తే వెంటనే వాటిని సంహరించాలని పర్యావరణ పరిరక్షకులు చెపుతున్నారు.

తుపాను బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ విఫలం

- తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రపోతున్న జగన్
- టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : తుపాను బాధితులను ఆదుకోవటంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. మిచౌంగ్ తుఫాన్ మొత్తం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. ప్రధానంగా రైతాంగానికి చెప్పలేనంత నష్టం వాటిల్లింది. కోతకు వచ్చిన వరిపైరు నీళ్లపాలై అన్నదాతకు గుండెకోత మిగిల్చింది. తిరిగి కోయడానికి వీల్లేని విధంగా వరిపైరు పనికిరాకుండా పోయింది. ఇప్పటికే కోసి వదిలేసిన వరి మొత్తం నీళ్లల్లో మగ్గిపోయిందన్నారు."రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం ఒక్క 10 శాతం వరిపైరు మాత్రమే రైతుల చేతికి అందింది. మిగిలిందంతా నీళ్లపాలయిందనే చెప్పాలి. వరితో పాటు మిర్చి, పత్తి, పొగాకు పంటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. పొగాకు పైరు నీటి తో తడవడం వల్ల ఆకులో నాణ్యత తగ్గి.. మొత్తం నూరగా మారే పరిస్థితి. మిర్చి పైరు ఎక్కువగా తెగుళ్లబారిన పడే ప్రమాద ముంది. వేరుశనగ పైరు మొత్తం మట్టి.. ఇసుకతో కప్పబడి నామరూపాల్లేకుండా పోయింది. మామిడి.. అరటి.. బొప్పాయి వంటి ఉద్యానపంటలు కూడా కూడా బాగా దెబ్బతిన్నాయి. తిరుపతి, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు.. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో ఇంత నష్టం జరగడానికి కారణం ముమ్మాటికీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డే నన్నారు. మిచౌంగ్ రాష్ట్రాన్ని కబళిస్తోందని తెలిసినా.. జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం సకాల ంలో స్పందించ లేదు. ఆర్బీకేలు.. అధికార యం త్రాంగం రైతుల్ని ఆదు కొని పంట నష్టాన్ని నివారించలేక పోయా యన్నారు. రాబోతున్న ప్రకృతి విపత్తును ముందే పసిగట్టడంలో... సకాల ంలో స్పందించి రైతాంగాన్ని.. ప్రజల్ని ఆదుకోవడంలో జగన్ రెడ్డి, అతని అధికార యంత్రాంగం ఘోరంగా విఫల మయ్యాయనే చెప్పాలి. జగన్ రెడ్డి మిచౌంగ్ తుఫాన్‌ను ఎదుర్కోవడానికి ఎలాంటి ముందుస్తు చర్యలు చేపట్టలేదు. సమాచార వ్యవస్థల ద్వారా రాష్ట్రాన్ని మిచౌంగ్ తుఫాన్ కబళిస్తోందని ముందే తెలిసినా.. రైతుల్ని ఆదుకునేందుకు వైసీపీ ప్రభుత్వంలోని సర్వర్లు, ఆర్బీకే (రైతుభరోసా కేంద్రాలు) ఏవీ సకాలంలో పని చేయలేదు. మిచౌంగ్ రాష్ట్రాన్ని ముంచెత్తే వరకు ముఖ్యమంత్రి సహా మొత్తం పాలనా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించింది. ధాన్యం రాశుల్ని కాపాడుకునేందుకు అవసరమైన టార్పాలిన్లు కూడా ఈ ముఖ్యమంత్రి అందించలేకపోయాడు. రైతాంగం పట్ల.. వ్యవసాయం పట్ల జగన్ రెడ్డి బాధ్యతా రాహిత్యానికి ఇంత కంటే నిదర్శనం ఏం కావాలి? నదీగర్భాలు తొలిచి మరీ ఇసుక దోపిడీ చేస్తూ.. బయటి రాష్ట్రాల నుంచి టెండర్లు పిలిచి మరీ ముందుచూపుతో ప్రజలసొమ్ము దోచుకుంటున్న ముఖ్య మంత్రికి.. వారం ముందు తుఫాన్ రాకను పసిగట్టి రైతుల్ని ఆదుకోవాలని తెలియకపోవడం నిజంగా బాధాకరం. ల్యాండ్..శాండ్.. వైన్.. మైన్ సహా.. ఇతర వనరుల దోపిడీ కోసం చేస్తున్న ముందస్తు పథక రచనలో సగం కూడా మిచౌంగ్ తుఫాన్ బారి నుంచి ప్రజల్ని కాపాడటంలో జగన్ రెడ్డి చేయలేకపోయాడన్నారు.

తుపాను రాక ముందు నిద్రావస్థలో ఉన్న జగన్ రెడ్డి.. జరగాల్సిన నష్టం జరిగి ప్రజలు తమ ఇళ్లు, వాకిళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యాక కూడా వారికి సాయం చేయడంలో కూడా విఫలమయ్యాడు. పునరావాస కేంద్రాల్లోని వారికి తాగటానికి నీరు.. తినడానికి తిండి.. కూడా ఈ ప్రభుత్వం సరిగా అందించడం లేదు. నిలిచిన విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు రోజుల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి. రైతుల కన్నీళ్లు తుడవడం మానేసి ఎప్పటిలానే ఉత్తుత్తి మాటలతో, ఉపన్యాసాలతో సరిపెట్టాడు. జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి జగన్ రెడ్డి ఏం చేయబోతున్నాడో చెప్పాలి. జగన్ రెడ్డి ప్రజల వద్దకు వెళ్తేనే మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టమేంటో ఆయనకు తెలుస్తుంది. కళ్ల ముందే కష్టపడి పండించిన పంట నీళ్లపాలై కుమిలిపోతున్న రైతుకు కావాల్సింది కేజీ ఉల్లిగడ్డలు.. కేజీ ఉర్లగడ్డలు.. రూ.1000, రూ.2,000 ఆర్థికసాయం కాదు. తక్షణమే జగన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నీట మునిగిన పంటపొలాలు పరిశీలించాలి. ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టైనా సరే... రైతుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదే. రాష్ట్రంలో రూ.7వేల కోట్ల పంటనష్టం జరిగిందని ప్రాథమిక అంచనా. రూ.10 లక్షల కోట్ల అప్పుల చేసి.. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిన జగన్ రెడ్డికి రూ.7వేల కోట్ల సాయం అందించడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

భోగ్యం వారి వివాహ వేడుకల్లో ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం, తాటిచర్లమోటు గ్రామంలో టీడీపీ నాయకులు భోగ్యం నాయుడు కుమారుడు వెంకట ప్రసాద్ మరియు సుజా తలకు జరిగిన కళ్యాణ మహోత్సవంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బొంతా వారి వివాహ కార్యక్రమంలో

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఎడమకల్లు గ్రామంలో బొంతా రమణారెడ్డి కుమారుడు రాహుల్‌రెడ్డి మరియు హేమలకు జరిగిన వివాహ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో కామూరి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఎడమకల్లు గ్రామంలో రాహుల్ రెడ్డి,హేమ ల వివాహానికి వైఎస్ఆర్సిపి నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో, స్థానికులతో సరదాగా కాసేపు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన 'ఉగ్ర'

విశాలాంధ్ర-వెలిగండ్ల : టిడిపి మండల నాయకులు వెన్న రమణారెడ్డి కుమారుని వివాహ వేడుకలు తన స్వగృహం నందు అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు ఈ క్రమంలో పాపయపల్లిలో జరిగిన జొన్నలగడ్డ ముసలయ్య కుమార్తె వివాహ వేడుకలలో కనిగిరి మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, జిల్లా ఎస్సీ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, గౌదకట్ల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, బొబ్బ తిరుపతిరెడ్డి, బోబ్బ భూపాల్ రెడ్డి, చందా బాలకాశిరెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, కీసర రమణారెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగం విశిష్టతపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : భారత రాజ్యాంగ విశిష్టత, దాని గొప్పతనాన్ని గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం అని ఊటుకూరు కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని ఊటుకూరు కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం భారత భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భ ంగా గత వారంలో విద్యార్థినీ విద్యార్థులకు రాజ్యాంగ విశిష్టతపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ కే ఆంజనేయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి, ఏఎస్ఐ ఎం మోహన్ రావు, దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ డి కోటేశ్వరరావు, వై గురవయ్య పాల్గొన్నారు.

పులి వెంకటరెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-కనిగిరి : దివంగత కేంద్ర మాజీ కార్మిక శాఖ మాజీ మంత్రి పులి వెంకటరెడ్డి 23వ వర్ధంతి వేడుకలు గురువారం స్థానిక పులి వెంకటరెడ్డి పార్క్ లో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు పులి వెంకటరెడ్డి పార్కులో పులి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన మనవరాలు మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి దంపతులు, పులి లక్ష్మి నివాళులర్పించారు. పులి వెంకటరెడ్డి వెలిగండ్ల సమితి ప్రెసిడెంట్‌గా రెండు పర్యాయాలు, శాసనసభ్యునిగా మూడుసార్లు, పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా చేసి వెనుకబడిన ప్రకాశం జిల్లాకు పులి వెంకటరెడ్డి ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ దేవకి రాజీవ్, పులి నాగేంద్ర, రుద్ర,సందాని, పాచ్చు,మన్సూర్ మరియు భారత్ గ్యాస్ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

పంట నష్టం అంచనాల్లో అధికారులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో మిచాంగు తుఫాను వర్షాల వలన మొక్కజొన్న, మిరప, వరి, బర్లి పొగాకు, అరటి, పంటలకు నష్టం వాటిలినట్లు ప్రాథమికంగా గుర్తించామని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని పసుపుగల్లు, నాయుడుపాలెం గ్రామాలలో గురువారం ఆయన పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా గ్రామాలలో వ్యవసాయ సహాయకుల చేత ప్రతి పంటను పరిశీలించి పంట ఎంత మేర నష్టం వాటిల్లిందో నష్టం అంచనా వేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా రైతులు తమ పంటలు వివరాలను మీ గ్రామాలలో గల రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సహాయకులకు తెలియజేసి పంటలను చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది బాల వెంకటయ్య, నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

రైతు కంట కన్నీరు

- పంట నష్టంపై రైతుల ఆందోళన
- మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విచాంగు తుఫాన్ కారణంగా వంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తూర్పు కంభంపాడు, నూజిలపల్లి, సుంకర వారి పాలెం, బట్లపల్లి, కె ల్లంపల్లి, శంకరాపురం తదితర గ్రామాలలో గురువారం ఆయన మిరప, సెనగ, వరి పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మిచాంగు తుఫాన్ వర్షాలకు తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, దెబ్బతిన్న పొలాలను వ్యవసాయ అధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు పరిశీలించి బాధిత రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిన్న మొన్నటి వరకు నీటి ఎద్దడితో ఇబ్బందులు పడ్డ అన్నదాతలకు మిచాంగు తుఫాను ప్రభావంతో మరిన్ని కష్టాలు వచ్చి పడ్డాయని రైతులు కన్నీరు కారుస్తు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుద్దేటి నారాయణరెడ్డి, గంగినేని శేషగిరిరావు, చాగంటి రాంబాబు, ఇందూరి పిచ్చిరెడ్డి, మేదరమెట్ల రాంబాబు, జిల్లెలమూడి చౌదరి, కుంటా నాగేశ్వరరావు, నిడమానూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండేవ్యక్తిని ఆదరించండి

- మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సాయం చేసే వ్యక్తినని, ఈసారి ఎన్నికల్లో ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజలను అభ్యర్థించారు. గురువారం కనిగిరి పాతూరు లోని ఎస్సీ కాలనీలో మన ఊరు ..మన ఉగ్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో ఉన్న పథకాలతో పాటు మహాశక్తి పథకాలను వివరించారు. కనిగిరి పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటి కొళాయి, ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు, ఎస్సీ ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు, వీధి దీపాలతో పాటు ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుల్లా బాల బాబు, షేక్ ఫిరోజ్, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, గుడిపాటి ఖాదర్, కిచ్చల శ్రీనివాసరెడ్డి, అచ్చాల రవి, జకరయ్య, వివి మనోహర్రావు, రిజ్వాన్, గండికోట రమేష్, పార్వతి, వాజిదా ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సర్వేరెడ్డిపాలెంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-ఒంగోలు : వికజిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఒంగోలు రూరల్ మండలం సర్వేరెడ్డి పాలెం లో గురువారం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతి నిధులు. అధికారులు.నిర్వహించిన సభలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లడు తూ కేంద్రంలోని బిజెపి తొమ్మిదిన్నర ఏళ్ళ పాలనలో పేద బడుగు. బలహీన వర్గాల సంక్షేమం కోసం దాదాపు దేశవ్యాప్తంగా 17 సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని కొనియాడారు. బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, వికాసిత భారత్ సంకల్ప యాత్ర కో.కన్వీనర్ పువ్వాడ దామోదర. జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు,బిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కటారి సుధాకర్ యాదవ్, మూడవ మండల ప్రధాన కార్యదర్శి మిరియం శ్రీనివాసరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ట్రెజరీ అధికారి, దళిత వాది డిపిఆర్ ప్రసాద్ మృతికి పలువురు నివాళులు అర్పించారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు జంద్రాజుపల్లి ఆంజనేయులు తదితరులు ప్రసాద్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

విఠలాపురంలో వీక్షిత్ భారత సంకల్పయాత్ర

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని విఠలాపురం గ్రామంలో గురువారం వీక్షిత భారత సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు పాల్గొని ఈ కార్యక్రమం గొప్పతనాన్ని గురించి వివరించారు. తదుపరి విఠలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే పలు కళా రూపాలను ఏర్పాటు చేశారు .విద్యార్థులచే నిర్వహించబడిన కళారూపాలు శ్రోతలను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే యుగ కీర్తి ,తాళ్లూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఖాదర్ మస్తాన్ బి, మండల విద్యాశాఖ అధికారులు జి సుబ్బయ్య, సుధాకర్ రావు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ప్రధానో పాధ్యాయులు నాగరాజు, గ్రామ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు విధులు నిర్వహించాలి

కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర - ఒంగోలు : ఎన్నికలు సజావుగా, సక్రమంగా జరిగేలా చూడ డంలో సెక్టారు అధికారులు (ఎస్.ఓ), పోలీసు సెక్టారు అధికారు(పి.ఎస్.ఓ) లదే కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు ఈ దిశగా విధులు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశాలపై ఎస్.ఓ.లకు, పి.ఎస్.ఓ.లకు గురువారం ఒంగోలు జి.జి.హెచ్. ఆడిటోరియంలో ప్రత్యేక ఓరియంటేషన్ నిర్వహించారు. విధుల నిర్వహణపై కలెక్టర్‌తో పాటు ఎస్.పి. శ్రీమతి మలికా గర్గ్ వీరికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాలు, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అపపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఎన్నికలు సజావుగా జరిగేలా చూసే గురుతర బాధ్యత ఎస్.ఓ.లు. పి.ఎస్.ఓ. లపై ఉందన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందుగానే వీరిని నియ మించడమే దీనికి విదర్శనమని ఆయన చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ఎస్.ఓ.లకు మెజిస్టీరియల్ అధికారాలు వస్తాయ న్నారు. కావున తమకు కేటాయిం చిన సెక్టార్లలోని పోలింగ్ కేంద్రాలు, రూట్ మ్యాప్, స్థానిక పరిస్థితులు, పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి ఓటర్లకు ఉన్న మార్గాలు, వివిధ రూపాలలో అడ్డంకులు ఎదురయ్యే అవకాశం, ఎన్నికల గత చరిత్రపై సంపూర్ణ అనగాహన ఏర్పరచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలలో కల్పిస్తున్న వస తులను కూడా క్షుణ్ణంగా పరిశీలిం చాలని ఆయన ఆదేశించారు. వివిధ వర్గాల వారితో మాట్లాడడంతో పాటు పరిస్థితు లను బట్టి మీ స్థాయిలోనే నిర్ణయం తీసుకునిపై అధికారులకు నివేదించాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారనే విశ్వాసాన్ని ఓటర్లలో కల్పించాల్సిన భాధ్యత ఎస్.ఓ., పి.ఎస్.ఓ. లదేనని చెప్పారు. ఈ దిశగా సమన్వయంతో పని చేయాలని వారిని ఆదేశించారు. ఎస్.పి. మాట్లాడుతూ ఎస్.ఓలు, పి.ఎస్.ఓ.లు ప్రత్యక్షంగా ఎన్నికల కమిషన్ ఆధీనంలో పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు. విధుల నిర్వహణలో పరిశీలించిన అంశాలను కేవలంపై స్థాయి అధికారులకు మాత్రమే నివేదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తినా మీడియాతో గానీ, స్థానిక నాయకులతో గానీ వీటిని ఎట్టి పరిస్థితుల లోనూ పంచుకోరాదని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హాండ్బుక్లోని మార్గ నిర్దేశాలను, ఎం.సి.పి. రూల్స్ను ఏమాత్రం ఉల్లంఘి ంచరాదని ఎస్.పి. ఆదేశించారు. ఎ.ఎస్. పి.లు, కెనాగేశ్వ రరావు (అడ్మిన్), ఎస్.వి.శ్రీధర్ రావు (క్రైమ్), అశోక్ బాబు (ఏ.ఆర్), మార్కాపురం సబ్ కలెక్టర్ సేరు మానవిస్, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వ రరావు, ఇతర అధికారులు ఉన్నారు.

'ఉగ్ర' ఎమ్మెల్యే అయితేనే కనిగిరి అభివృద్ధి

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 2024లో ఎమ్మెల్యే అయితే హనుమంతునిపాడు మండలంతో పాటు కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండ లాలు అభివృద్ధి చెందుతాయని హనుమంతునిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు.గురువారం హనుమంతునిపాడు మండల పరిధిలోని మంగంపల్లి, హనుమంతాపురం, కుదుములకుంట్ల, పెద్ద గొల్లపల్లి, వెంకటరాయునిపల్లి, పాపిరెడ్డిపల్లి, గ్రామాలలో బాబుకు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ మెనీపెస్టో పై ప్రచారంలో భాగంగా గ్రామాలలో ప్రసారం చేస్తూ ఇంటింటికి తిరుగుతూ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ మెనీఫెస్టో భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందన్నారు. అలానే ఉగ్ర ఎమ్మెల్యే అయితే ప్రజల కష్టాలు తీరుతాయని సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి,దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, పోతులూరి వీరాచారి, కాశిరెడ్డి పాల్గొన్నారు.

హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వికలాంగుల హక్కుల కొరకు నిరంతరం పోరాటం సాగించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య పిలుపునిచ్చారు గురువారం నాడు పుల్లల చెరువు మండల కేంద్రము లో జరిగిన అంతర్జాతీయ వికలాంగుల దనోత్సవ వారోత్సవాల సభకు నియోజక వర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. రాజయ్య మాట్లాడుతూ వికలాంగులకు రూ.6000ల పెన్షన్ పెంచాలని 4శాతం రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయాలని, జగన్ అన్న కాలనీ లో ఇంటి స్థలం, పక్కా గృహాలు నిర్మించాలని వికలాంగుల వివాహ ప్రోత్సాహ భాహుమతిని రెండు లక్షల వరకు పెంచాలని, వికలాంగులకు వికలాంగుల సంక్షేమం ద్వారా ఐదు లక్షల లోపు రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో వి హెచ్ పి ఎస్ నియోజక వర్గ ఇంచర్జ్ చేదూరి సుధాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, జిల్లా లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను బర్తి చేయాలని ఉపాధి హామీ పథకం లోవికలాంగుల కుటుంబానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని 2016 వికలాంగుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని డిఆర్డిఏ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ చేజ్ ద్వారా ఆయన డిమాండ్ చేశారు. నియోజక వర్గ ప్రధాన కార్యద్శి కనమాల కోటేశ్వర రావు,అంధ ఉద్యోగుల ఉపాధ్యక్షులు బుదాల చిన్నయ్యలు ప్రసంగించారు. వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు దోరెడ్ల ఏసోబు (రేంటపల్లి) వందన సమర్పణ చేశారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం చేశారు ఈ కార్యక్రమంలో విహెచ్‌పి ఎస్ నాయకులు డి బాల నరసయ్య, మారపకుల శ్రీను, కె బాలకోటి, కే కోటయ్య, పి.గోపాలకష్ణ, ఎల్ వేకటేశ్వర్లు, కె చెన్నయ్య ఆర్‌డిటి (జి ఓ.ల తో పాటు వంద మంది వికలాంగులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి

పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-పామూరు : మిచౌంగ్ తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో రైతు క్షేత్రాలను సందర్శించిన పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఆరు మండలాలైన కనిగిరి, పామూరు పిసిపల్లి, వెలిగండ్ల, హనుమంతునిపాడు, చంద్రశేఖరపురంలలో పంటలైన వరి,మిరప, కంది, మినుము,.అరటి,బొప్పాయి, శనగ మొదలైన అన్ని రకాల పంటలు పూర్తిగా తుఫాను ప్రభావం వల్ల ధ్వంసమైయ్యాయన్నరు. అధికారులు స్పం దించి క్షేత్రస్థాయిలో నష్టపోయిన పొలాలను పరిశీలించి ఆర్థికంగా రైతులు నాదుకోవాలని పిల్లి వెంకటేశ్వర్ రెడ్డి కోరారు.

యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మీచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన పంటకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం అందించాలని ప్రకాశం జిల్లా రైతు సంఘం కార్యదర్శి డి.శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ మిచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన పంటకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో సుమారు 2500 ఏకరాల పంట నష్టం జరిగినదని వివరించారు. నియోజక వర్గంలో సుమారు 12000 ఏకరలు మిర్చి పంట వేయటం జరిగిందని అందులో ఏకరాకు 3 క్వింటాళ్ల మిర్చి నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపినట్లు అయన అన్నారు. అయితే తాము అన్ని గ్రామాలు పరిశీలించగా మిర్చి యకరాకు 5 క్వింటాలు నష్టం జరిగినట్లు తెలుస్తుందన్నారు. ప్రభుత్వం నష్టోయిన మిర్చి పంటకు 50 వేల రూపాయలు, బత్తాయి, నిమ్మ వంటి పంటలకు 70 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారం కాకుండా 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఖాసీం,యాన్సేస్పి కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.